RNI: TELTEL12349

# మన సాక్షి
గొంతుక

తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 25 పేజీలు : 6 బుధవారం 21 ఆగస్టు 2024 | Digital Edition

# ట్రిపుల్ ఆర్' సూపర్ గేమ్ చేంజర్


**మన సాక్షి గొంతుక డెస్క్**




ఔటర్రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) హైదరాబాదు ఎలాగైతే గేమ్ చేంజర్గా మారిందో, రీజినల్ రింగ్ రోడ్డు (ట్రిపుల్ఆర్) కూడా తెలంగాణకు సూపర్ గేమ్ఛేంజర్ మారుతుందని మంత్రి ఉత్తమ్కుమార్రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. రూ.22 వేల కోట్లతో ట్రిపుల్ ఆర్ నిర్మాణ పనులు చేపట్టనున్నట్టు ఆయన వెల్లడించారు. భారత స్థిరాస్తి డెవలపర్ల సమాఖ్య (క్రెడాయ్) ఆధ్వర్యంలో మంగళవారం హైటెక్స్లోని నోవాటెల్ హొటల్లో 'తెలంగాణ గోయింగ్ గ్లోబల్' థీమ్తో స్టేట్కాన్ సదస్సుముఖ్య అతిథిగా హాజరైన ఉత్తమ్ మాట్లాడుతూ మూసీ రివర్ఫ్రంట్, ట్రిపుల్ ఆర్, మెట్రో విస్తరణ, ముచ్చర్ల ఫోర్త్ సిటీ, స్కిల్స్ యూనివర్సిటీ వంటి బృహత్తర కార్యక్రమాలకు కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, వీటితో రాష్ట్ర అభివృద్ధి నెక్ట్స్ లెవలు దూసుకెళ్లడం ఖాయమని స్పష్టం చేశారు. రాష్ట్రంలో నిరు- ద్యోగ సమస్య తీర్చడంతోపాటు పరిశ్రమకు అవసరమైన నైపుణ్యం ఉన్న కార్మికులను తయారు చేసేందుకు స్కిల్స్ వర్సిటీని ఏర్పాటు చేశామని చెప్పారు.రాష్ట్రంలో భూముల విలువలు పెంచడంతో పాటు స్టాంప్ డ్యూటీని తగ్గించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తుందన్నారు. దేశంలోని ఇతర రాష్ట్రాలతో కాదు.. అంతర్జాతీయ నగరాలతో పోటీ పడేస్థా- యికి భాగ్యనగరం ఎదిగిందని కొనియాడారు. రాష్ట్ర ప్రగతిలో డెవలపర్లు కూడా భాగస్వాములేనని, నిర్మాణ రంగ సమస్యలను లిఖిత పూర్వకంగా ఇస్తే సీఎం దృష్టికి తీసుకెళ్లి, పరిష్కరించే దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# ఆంధ్రప్రదేశ్లో జన్మభూమి 2.0

**మనసాక్షి గొంతుక డెస్క్**



పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలపై ఏపీ సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. పంచాయతీరాజ్ శాఖలో తీసుకుంటున్న నిర్ణయాలు, సంస్కరణలను సీఎంకు డిప్యూటీ సీఎం వివరించారు. గ్రామాల్లో మళ్లీ అభివృద్ధి వెలుగులు వచ్చేలా పంచాయతీరాజ్ శాఖను బలోపేతం చేస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఒక ఇంటికి, ఒక గ్రామానికి, ఒక ప్రాంతానికి ఏమి అవసరమో గుర్తిస్తామని.. సదుపాయాలు కల్పిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. వచ్చే జనవరి నుండి జన్మభూమి 2.0 కార్యక్రమాన్ని నిర్వహిస్తామని.. గ్రామాభివృద్ధిలో ప్రజల్ని భాగస్వామ్యం చేస్తామన్నారు. పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.990 కోట్లు, జల్ జీవన్ మిషన్ పథకానికి రాష్ట్ర వాటా రూ.500 కోట్లు విడుదల చేస్తున్నామని సీఎం వెల్లడించారు.గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో కీలకమైన పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలను బలోపేతం చేస్తామని ఆయన అన్నారు. 2014-19 మధ్య చేపట్టిన పలు కార్యక్రమాల ద్వారా నాడు గ్రామాల రూపు రేఖలు మార్చామన్నారు. గత ప్రభుత్వం వ్యవస్థలను నిర్వీర్యం చేసి గ్రామాలను సమస్యలకు కేంద్రాలుగా మార్చిందన్నారు. మళ్లీ గ్రామాల్లో వెలుగు తెచ్చేందుకు, మౌలిక వసతులు కల్పించేందుకు పంచాయతీ రాజ్ శాఖకు జవసత్వాలు అందిస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. గ్రామం నుంచి సమీప ప్రాంతాల అనుసంధానం కోసం రోడ్లు, మార్కెట్ ప్లేస్లు వంటివి ఏర్పాటు చేయాల్సిన అవసరముందన్నారు. కనీస అవసరాలుగా గుర్తించి అందించేందుకు పంచాయతీ రాజ్ శాఖ సమగ్రమైన ప్రణాళికతో రానున్న రోజుల్లో పని చేయాలని సూచించారు. రాబోయే 5 ఏళ్లలో 17,500 కి.మీ సీసీ రోడ్ల నిర్మాణం జరుగుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

# సెక్రటేరియట్ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటు

**మన సాక్షి గొంతుక డెస్క్**



డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క , ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మరోసారి స్థల పరిశీలన చేశారు.సచివాలయ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుకు అనువైన స్థలంగా భావిస్తోన్ భవన ప్రధాన ద్వారం వద్ద సీఎం, డిప్యూటీ సీఎంలు స్వయంగా తిరిగి పరిశీలించారు. తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుపై అధికారులతో నిర్వహించిన సమీక్ష వివరాలను, సచివాలయ ఆవరణలో ఉన్న పరిస్థితులతో బేరీజువేసుకుంటూ సీఎం, డిప్యూటీ సీఎం సమాలోచనలు చేశారు.రాష్ట్ర అధికారిక కేంద్రమైన సచివాలయ భవనంలోనే తెలంగాణ తల్లి విగ్రహాన్ని సగర్వంగా, సగౌరవంగా ప్రతిష్ఠిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు గతంలోనే ప్రకటించారు. మంగళవారం రాజీవ్ గాంధీ గారి జయంతి వేడుకలో మాట్లాడుతూ, ఈఏడాది డిసెంబర్ 9న సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి గారు తేదీ కూడా ప్రకటించారు. డిజైన్లు, ప్రణాళికలు సిద్ధం చేయాల్సిందిగా అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.స్థల పరిశీలనలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి , ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ , ఎమ్మెల్యే మందుల సామేల్ సీనియర్ నేత కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి తదితరులు ఉన్నారు.

# రాఖీ పౌర్ణమి బస్సులలో రికార్డు స్థాయి లో ప్రయాణం

**మన సాక్షి గొంతుక డెస్క్**




రాఖీ పౌర్ణమితో పాటు వరుస సెలవులు రావడంతో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీజీఎస్ఆర్టీసీ) రికార్డు స్థాయిలో ప్రయాణికులు ప్రయాణించారు. రాఖీ సందర్భంగా 63.86 లక్షల మందిని క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చినట్లు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని గతంలో ఎన్నడూ లేని విధంగా ఒక్కరోజులో 41.74 లక్షల మంది మహిళలు ఉపయోగించుకున్నారని పేర్కొన్నారు. 21.12 లక్షల మంది నగదు చెల్లించి ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేసినట్లు పొన్న వివరించారు.ఈ క్రమంలో ఆర్టీసీకి రికార్డు స్థాయిలో ఆదాయం వచ్చిట్లు తెలిపారు. రూ.32 కోట్ల ఆదాయం వచ్చిందని వెల్లడించారు. ఇందులో మహాలక్ష్మి పథకం ద్వారా రూ.17 కోట్లు, నగదు చెల్లింపు టికెట్ల ద్వారా 15 కోట్ల వరకు వచ్చినట్లు ప్రకటించారు. ఆర్టీసీ చరిత్రలో ఒక్కరోజులో ఇంత మొత్తంలో ఆదాయం ఎప్పుడు లేదన్నారు. భారీ వర్షంలోనూ ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేరవేసిన ఆర్టీసీ సిబ్బందిని మంత్రి ప్రశంసించారు. ఆర్టీసి తన మొత్తం సామర్థ్యాన్ని ఉపయోగించుకుందని తెలిపారు.

# రాజీవ్ గాంధీ విగ్రహాన్ని టచ్ చేసి చూడండి

**మన సాక్షి గొంతుక డెస్క్**




తెలంగాణలో ఐటీ అభివృద్ధికి పునాది వేసిందేకాంగ్రెస్ అని, కానీ.. చరిత్ర తెలియని వారు తాము ఏదో చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్రెడ్డి మండిపడ్డారు. రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా సోమాజిగూడలో కార్యక్రమానికి హాజరైన సీఎం రేవంత్.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావుపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు.రాజీవ్ విగ్రహాన్ని తొలగిస్తామంటున్నారు. పెడతామంటే.. ఎవరికైనా చేతనైతే కొంతమంది విగ్రహాన్ని ముట్టుకోండి.. వాళ్లను కొట్టి తీరతామంటూ అంటూ తీవ్ర పదజాలం ఉపయోగించారాయన. ఆ బాధ్యతను జగ్గారెడ్డికి అప్పగిస్తామని అన్నారాయన. రాజీవ్ విగ్రహం స్థానంలో కేటీఆర్ తన తండ్రి కేసీఆర్ విగ్రహం పెట్టాలని చూస్తున్నారంటూ సంచలన ఆరోపణ చేశారు.ఉద్యమం ముసుగులో తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకొన్నారు. అలాంటి వాళ్లకా విగ్రహాలు పెట్టేది? అని రేవంత్ ప్రశ్నించారు. అధికారం పోయినా బలుపు తగ్గలేదని, ఆ బలుపును తగ్గించే బాధ్యతను కాంగ్రెస్ కార్యకర్తలు తీసుకుంటారని బీఆర్ఎస్ ను ఉద్దేశించి అన్నారాయన. కలలో కూడా నీకు అధికారం రాదు అని కేటీఆర్పై మండిపడ్డారు. తొందరలోనే రాజీవ్ విగ్రహాన్ని ఆవిష్కరించుకుందామని, పండగ వాతావరణంలో ఆ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుందామని కాంగ్రెస్ శ్రేణుల్ని ఉద్దేశించి రేవంత్ వ్యాఖ్యానించారు.

# రేవంత్ నా మాట గుర్తు పెట్టుకో.. కేటీఆర్ స్ట్రాంగ్ కౌంటర్

**మన సాక్షి గొంతుక డెస్క్**




రేవంత్ నా మాట గుర్తు పెట్టుకో.. కేటీఆర్ స్ట్రాంగ్ కౌంటర్ స్కూల్ పిల్లల ముందు రేవంత్రెడ్డి ఉపయోగించిన నీచమైన పదజాలాన్ని చూస్తుంటే ఆయన ఆలోచనకు, ఆయన అసభ్యకరమైన పెంపకానికి అద్దం పడుతోందన్నారు. రాజీవ్గాంధీ విగ్రహం ఏర్పాటుకు సంబంధించి సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. "చీఫ్ మినిస్టర్" రేవంత్ నా మాటలు గుర్తు పెట్టుకోవాలంటూ ట్వీట్ చేశారు. అధికారంలోకి వచ్చిన రోజునే సెక్రటేరియట్ పరిసరాల్లోని చెత్తచెదారాన్ని తొలగిస్తామంటూ స్పష్టం చేశారు కేటీఆర్. రేవంత్ రెడ్డి లాంటి ఢిల్లీ గులాములు తెలంగాణ గౌరవాన్ని, ఆత్మగౌరవాన్ని అర్థం చేసుకుంటారని ఆశించలేమన్నారు కేటీఆర్. స్కూల్ పిల్లల ముందు రేవంత్రెడ్డి ఉపయోగించిన నీచమైన పదజాలాన్ని చూస్తుంటే ఆయన ఆలోచనకు, ఆయన అసభ్యకరమైన పెంపకానికి అద్దం పడుతోందన్నారు. రేవంత్ మానసిక ఆరోగ్య పరిస్థితి త్వరగా మెరుగవ్వాలంటూ ఆకాంక్షించారు

# ఉపాధ్యాయురాలు పై కోతుల దాడి.



**మనసాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని బండనాగారం యుపిఎస్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్న సుజాత, పాఠశాలలో ఆవరణలో, ఉండగా ఒక్కసారిగా కోతుల గుంపు వచ్చి దాడి చేయడంతో, సుజాత టీచర్ కింద పడడంతో చేయి విరిగింది, సదరు ఉపాధ్యాయులు హాస్పిటల్ కు తరలించారు, అనంతరం ప్రధానోపాధ్యాయులు ఇజ్జగిరి సిద్దయ్య మాట్లాడుతూ, స్కూలు ఆవరణలో కోతుల బెడద ఎక్కువైందని విద్యార్థులను టీచర్లను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని అన్నారు, స్కూలు ఆవరణలో కూడా చెట్లు విపరీతంగా పెరగడం కూడా ఒక కారణమని తెలిపారు,

# ఆర్థిక సహాయం అందజేత

**మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ రూరల్:**

జనగామ జిల్లా కొడకండ్ల పి.హెచ్.సి రామవరం గ్రామంలో గత 18 సంవత్సరాల నుండి ఆశా వర్కర్ గా విధులు నిర్వహిస్తూ ప్రజలకు సేవలు అందించిన ఎడెల్లి స్వరూప గత కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ ఆగస్టు 12 న పరమ పదించారు.వారి కుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ జనగామ జిల్లా ఆశా వర్కర్స్ యూనియన్ ఐ.ఎన్.టి.యూ.సి అనుబంధ సంఘం 8,పి హెచ్.సి ల నుండి వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా 25 వేల రూపాయలు యూనియన్ తరపున ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా అధ్యక్షురాలు,రాష్ట్ర ఉపాధ్యక్షురాలు దార్న శ్రీదేవి,ముఖ్య సలహాదారు వి.నిర్మలజిల్లా ప్రధాన కార్యదర్శి ఎం రాజమణి,కోశాధికారి శోభ,జిల్లా సహాయ కార్యదర్శి బి.ఎలీషా,ఎస్.అనిత ఏం.స్వప్న,ఎం.మంజుల, కొడకండ్ల పి.హెచ్.సి అధ్యక్షురాలు శారద కార్యదర్శి రజిత,శారద ఏ.రమణ పాల్గొన్నారు



# ఏఈఓ ను సన్మానించిన రైతులు

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**

మండలంలోని గానుగుపాహడ్ వ్యవసాయ విస్తరణ అధికారిణి సౌమ్య 7 సంవత్సరాలు గ్రామం లో పని చేసి ఓబుల్ కేషవాపూర్ గ్రామానికి బదిలీ అయిన సందర్భంగా గ్రామ రైతులు సన్మానం చేయడం జరిగింది.బిజెవైఎమ్ రాష్ట్ర నాయకుడు శానబోయిన మహిపాల్ మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉంటు కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చిన సంక్షేమ పథకాలను రైతులకు అందించే విధంగా అధికారులు కృషి చేశారు.రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటు రైతులకు అవగాహన కల్పించి మంచి పంటలు పండే విధంగా అవగాహన కల్పించే వారు వ్యవసాయ విస్తరణ అధికారులు అని వారి సేవలను అన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు చంద్రరేడ్డి,సిద్దిరాజు,అకుల రాములు,కనుకయ్య,గోడ్డేటి మల్లేష్, కేమీ డిమిడి సిద్దులు,దడిగే సిద్దులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# బచ్చన్నపేటలో రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఘన నివాళులు

**మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం**



బచ్చన్నపేట మండల కేంద్రంలో పార్టీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, వద్ద జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి, మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి ఆదేశాల మేరకు కార్యకర్తలు,నాయకుల మధ్య స్వర్గీయ రాజీవ్ గాంధీ 80 జయంతి వేడుకలను ఘనంగా జరిపారు.రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశానికి ప్రధానిగా ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొొచ్చి, బడుగు బలహీన వర్గాలకు పెద్ద పీట వేయడం జరిగిందన్నారు. కంప్యూటర్లు,సెల్ ఫోన్లు, టెలికాం,ఐటీ రంగాల్లో భారతదేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన నేత,దేశం కోసం ప్రాణన్ని త్యాగం చేసిన నాయకుడని తెలిపారు.ఆయన ఆశయాల కొరకు ప్రతి ఒక్కరు పాటు పడాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ రాజ్యం సాధించుకుంటామని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పథకాలను అమలు చేసి ఇది ప్రజల ప్రభుత్వం రైతన్న ప్రభుత్వమని అన్నారు. ఈ సందర్భంగా ఏఎంసీ మాజీ చైర్మన్ మాసపేట రవీందర్ రెడ్డి, మండల యువ నాయకుడు జిల్లా సందీప్, మండల సీనియర్ నాయకులు ఎండి మసూద్, అల్వాల రాధా ఎల్లయ్య, పిన్నింటి నారాయణరెడ్డి, చెరుకూరి శ్రీనివాస్ , దాచేపల్లి నర్సింగరావు, సీనియర్ నాయకులు వేముల వెంకట్ గౌడ్ ,అంబాల ఆగయ్య, గుర్రపు బాలరాజు, సందెల రాము, కొండ హరికృష్ణ, వేముల భద్రయ్య ,జంగిలి స్వామి గార్లపాటి మహిపాల్ రెడ్డి, జ్యోతి భాస్కర్ ,కోక్కల కొండ బాబు, వేముల వెంకటేష్ ,ఆరేళ్ల భాస్కర్ , కనకరాజు ,చింతల కరుణాకర్, మహిళా కార్యకర్తలు బొమ్మెర్ల వేణు వందన ,బుర్ర బాలమని, నీల కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు

# గిరిజన తండాలో ప్రమాద భరితంగా విద్యుత్ తీగలు

**చర్యల కోసం విద్యుత్ ఏఈకి వినతిపత్రం**

**మన సాక్షి గొంతుక /తెలంగాణ బ్యూరో**



జిల్లెడు చౌదరిగూడెం మండలంలోని చింతకుంట గ్రామ పంచాయతీలో విద్యుత్ సమస్యలపై విద్యుత్ ఏఈకి వినతి పత్రం అందించినట్టు తాండవాసులు మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా తాండవాసులు మాట్లాడుతూ మా గిరిజనుల తండాలో సమస్యలు పట్టించుకోరా అని ప్రశ్నించారు? గత మూడు నెలల నుంచి వేపకుచ్చ తండా నుంచి జేమ్ల తండకు వెళ్లే దారిలో విద్యుత్ 11 కేవీ వైర్లు రోడ్డుపై వేలాడుచున్నాయనీ ఈ సమస్యను పరిష్కరించండనీ అధికారులను వేడుకుంటున్నారు. అని అక్కడ ఉన్నటువంటి లైన్మెన్ రాజేష్ ను చాలాసార్లు సమస్య దృష్టికి తీసుకువచ్చినా వారు పట్టించుకోవట్లేదనీ గోవుల బండ తండాలో రోడ్లపై స్తంభాలు శిథిలవస్తకు ఉన్నాయనీ రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఎప్పుడు ఏం జరుగుతుందో అని భయపడుతూ ఉన్నానీ కాబట్టి అధికారులు తండాల పై దృష్టి పెట్టి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ షాద్ నగర్ డివిజన్ కార్యదర్శి ఆకాష్ నాయక్, రామ్ చరణ్, వినోద్ నాయక్ మన్య నాయక్, రాహుల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు..

# నేడే ముదురు మొగుడు ముద్దుల పెళ్ళాం

## షాట్ ఫిలిం పార్ట్ 2 విడుదల

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ(అగస్టు 20):**




కల్చరల్ క్రియేటివ్ ఛానల్ జనగామ(సిసిసి జనగామ) జనగామ యూట్యూబ్ ఛానల్ లో ముదురు మొగుడు ముద్దుల పెళ్ళాం షాట్ ఫిలిం పార్ట్ 2 ఈనెల 21న విడుదలకానున్నది.ఈ సందర్భంగా మంగళవారం జనగామలో షాట్ ఫిలిం తమ్మినెల్ విడుదల చేశారు.మద్యతరగతి కుటుంబంలో అమ్మాయి పెళ్లికోసం తల్లిదండ్రులు పడుతున్న వ్యధను కథా వస్తువుగా తీసుకున్నారు.కథా రచన దర్శకత్వం విలేజీ శ్రీను, డిఓపి,ఎడిటింగ్ శ్రీకాంత్ నాయక్, కెమెరా అసిస్టెంట్ భాను,నిర్మాతలు జి.కృష్ణ,అయిలా సొమనర్సింహచారి,పెట్లోజు సోమేశ్వరాచారి,నటినటులు యూట్యూబ్ నటినటులు విలేజీ శ్రీను,ప్రియా శర్మ,యాదగిరి, జి.కృష్ణ, అయిలా సొమనర్సింహచారి,కొట్టె శ్రీలత,లగిశెట్టి ప్రభాకర్, పోషమ్మ,కొట బిక్షపతి,ఎల్లస్వామి తదితరులు నటించారు.ఈ ఛానల్ లో తొలిసారిగా విడుదల చేసిన ఈ షాట్ ఫిలిం పార్ట్ 1కు విశేషమైన ఆదరణ వచ్చిందని,ఈ పార్ట్ 2 ను కూడా అందరు వీక్షించాలని, లైక్,కామెంట్,షేర్ చేయాలని సబ్స్క్రయిబ్ చేసుకోవడం మరచిపొవద్దని కార్యనిర్వాహకులు జి.కృష్ణ కోరారు.

# తహసీల్దార్ గా బాధ్యతలు స్వీకరణ


**మన సాక్షి గొంతుక పాపన్నపేట,ఆగస్టు 20,:**



పాపన్నపేట తహసిల్దార్ గా సతీష్ కుమార్ మంగళవారం స్థానిక కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.కాగా ఇదివరకు అల్లాదుర్గం మండలంలో విధులు నిర్వహించి,బదిలీపై పాపన్నపేటకు వచ్చారు.ఈసందర్బంగా అయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు.

# మానవత్వం చాటుకున్న డాక్టర్

**మనసాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.**



జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని బండనగారం గ్రామంలో ఆర్.ఎం.పి డాక్టర్ ఎర్రం భాస్కర్ గ్రామంలో సేవలందిస్తూ ఉంటాడు, అకస్మాత్తుగా ఒక మూగ జీవి ఆందోళనకరంగా ఉండడం చూసి, తక్షణం దానికి గ్లూకోస్ ఎక్కించి, వైద్యం అందించి దాని కాపాడారు, ఒక మూగ జీవికి వైద్యం అందించి కాపాడిన డాక్టర్ భాస్కర్ ను గ్రామస్తులు యువకులు ప్రశంసించారు.